శ్రీ గురుబ్రహ్మణేనమః

ఉమా మహేశ్వర శతకము.

గ్రంథకర్త

అంగూరు అప్పలస్వామి

సంతబొమ్మాళి, టెక్కలి తా॥

ప్రకాశకులు

మార్పు వరదన్న, పనసల రామమూర్తి

500 ప్రతులు.

శ్రీ రామకృష్ణా ముద్రణాలయము,
శ్రీ కా కు ళం.

1942.

13530

సర్వస్వామ్యసంకలితము.] [వెల 0—4—0.

శ్రీ గురుబ్రహ్మణేనమః

ఉమామహేశ్వర శతకము.

గ్రంథకర్త,

అంగారు అప్పలస్వామి,

సంతబొమ్మాళి, టెక్కలి తా॥

ప్రకాశకులు

మాద్ప నరసన్న, సనపల రామమూర్తి.

500 ప్రతులు.

శ్రీ రామకృష్ణా ముద్రణాలయము,
శ్రీకాకుళం.
1942. 13530

సర్వస్వామ్యసంకలితము.] [వెల 0—4—0.

ఆశీస్సు

శ్రీయుతుడు మార్పు నరసన్న । శేముషీదు
రంధరుడు, చెలి, ననపల । రామమూర్తి
ఇర్వురును దీనినచ్చువే । యించినారు
విభుడు సిరులిచ్చి వారిదీ । వించుగాత!

తొలిపలుకు.

నేనీచిన్న గ్రంథమును సాంతము శ్రద్ధతో జదివితిని. ఆంధ్రభాషయందిప్పటికి వాడుకలోనున్న శతకములవలె నిదియును పద్యమకుటము ననుసరించి యుమామహేశ్వర శతకమని పేరుగాంచినది.

గ్రంథకర్త సంతబొమ్మాళి గ్రామవాస్తవ్యుడగు అంగూరు అప్పలస్వామి. ఈతడాంధ్రభాషయందు చక్కని సాహిత్యము కలవాడు. గురుముఖమున బ్రహ్మవిద్యనభ్యసించినవాడు. కేవలాద్వైతభావుడు. నిరాడంబరుడు. తనదోషములనైనను కొంచెమేనియు దాచక ప్రభుసన్నిధానమున నున్నవియున్నట్లు విన్నవించు స్వభావముగల పరమభక్తుడు. భావములు శ్లాఘనీయములు. భక్తిరసపూరిత నిర్మలహృదయమునుండి వెలువడుటచే నవి యాత్మానుభవములై, భక్తజనమనోరంజకములై, అద్వైతసిద్ధాంతసమర్థనీయములై, శాస్త్రసమ్మతములై, సాంప్రదాయములై కడుంగడు నలరారుచున్నవి.

ఈతనికవిత్వము నిర్గళము. సులభము. శైలి మృదుమధురము, శబ్దసౌందర్యబద్ధము. పద్యములు ధారాకలితములు. కూర్పమి యనుపమానము. పద్యములు శ్రావ్యములు. హృద్యములు.

గ్రంథకర్త యీశతకమేగాక లంబోదరీయము, సరసపద్యముక్తావళి, శివప్రబోధ మొదలగు గ్రంథములు రచించినట్లును అవియముద్రితములై యున్నట్లును తెలియుచున్నది.

ఈతనికృతు లాంధ్రదేశమున నాచంద్రార్కము వెలయుగాత! పరమేశ్వరుడీతని నాశీర్వదించుగాత!

ఇట్లు,

కోటబొమ్మాళి } ఆంధ్రభాషాసేవకుడు,

18—1—42 } కొండివర్తి సూర్యనారాయణ శర్మ.

ఉ॥ శ్రీమహనీయకైవల్యమయు । శ్రీధవుఁడుం బలెఁగాంచినన్ గడున్
జేరిముదిం సెప్పఁజేసి చది । వించిముదంబొనఁగూడ సత్కృప
స్వామి నిటం ముంగేల్పి కృ । పాళిగ లచ్చుమఁగన్నతల్లినిన్
రామయుఁగన్నపిండ్రినిఁగరంబులు మోడ్చి సతంబుఁ బ్రొక్కెదన్

ఉ॥ శ్రీమతి సంగ్రహాంగ్లికని । శ్లోకవ్యాఖ్యమహాప్రబంధ భా
వాన్వితపోషణపద్ధతిని । జాశ్రిత శిష్యహితానుకూలు శ్రీ
రాముపదాబ్జభక్తునిన్ । రత్నవిభూషుఁ డా గర్భవాసునే
రామశుభాఖ్యమద్గురునిరంతరమున్ మనసారఁ మ్రొక్కెదన్॥

సీ॥ దేహమే యహమను । తీ దర్శి నవలించి
బ్రహ్మమే యహమను । ప్రజ్ఞనిలిపి
ప్రకృతియేచిత్తను । విషయంబుమాలించి
సాక్షియేచిత్తను । చనువుఁగలిపి
దృశ్యమేసత్తను । దృష్టినివారించి
యాత్మయేసత్తను । నవధిఁజూపి
కర్మమేగతియను । గాఢమువిడిపించి
జ్ఞానమేగతియను । శాంతిఁగొలిపి

«తత్త్వమసి» యంచుఁబలుకుచు । దారధీర
పారగంభీర విద్యావే । షవ్రిపూర్ణ
చండః జ్ఞానమూర్తియౌ । కొండిపర్తి
సూర్యనారాయణాఖ్యుఁ బ్ర । స్తుతియొనర్తు॥

ఓం

గురుభ్యో నమః

శ్రీ ఉమామహేశ్వర శతకము.

సీ॥ శ్రీ సాంబశివభవా!। శితికంఠకల్యాణ!
వరదా! జగద్రూప । వరకలాప!
గంగాధరా! భవ । భంగా! మహాదేవ!
శంభూ! జగన్నేత! । సత్యచరిత!
మంగళాకర! జగ । న్మండిత! పరిపూర్ణ!
శర్వా! సుధీలోల! । సాధుపాల!
గౌరీధవా! మోక్ష । కర! పరమేశ్వరా!
భర్గా! మహోహార! । పరమచతుర!

తే॥ సచ్చిదానంద! నతమహా । చార్యబృంద!
సరస కరుణాకటాక్ష! దు । ష్కృతశిక్ష!
కంజహితభాన! త్రిలింగి । గ్రామవాస!
మహిత జగదీశ! గిరిశ! యు । మామహేశ!

పరమేశ్వరా! యిదే । భావింతు మనసార
మ్రొక్కెదు మఱిమఱి । మోదమలరఁ
గనికరించుము భక్త । కల్పావనీ జాత!
భవనాశ! గౌరీశ! । పాహిపాహి
దాసుండ దీనుఁడ । దైవరాయా! సదా
కారుణ్యబుద్ధి మ । త్కవితనిగమ
పారంబుచేసి నం । పారంబుఁబోఁద్రోసి
శతకమాచంద్రార్క । వరిఁజూచి
భవదమాయికరూప మ । వ్యాదిఁజూపు
మఱిఁగితిని నీదుసేవలిం । కేల విడుతు ॥కంజ॥ 2

ఏనొక్కహీనుఁడ । నేమైన జడియ న
దేమంటివా ముస్న । దేమి నిన్నుఁ
దెలియకపలుగాకి । వలెఁ జరించితినిప్పు
డెఱిఁగితిఁ బెద్దల । నడిఁగినిలిచి
చెప్పినారంతయు । శ్రీవారిమహిమను
సిగ్గుజనించె నా । చింతదోరఁగ
మోహంబునడలెను । త్సాహంబునంధిల్లె
బాడెదనిఁకనిన్ను । పారముగను
భవమహావార్ధిఁదరియింతు । భద్రమయ్యొ
మెఱలఁదోఁద్రియుఁడు పూర్వఁపు । మాయనెవుడుఁ ॥కంజ॥ 3

అభవ! భవన్మాయ । యతిఘోరమతిదుస
రంబుగదా! యెంత । ప్రాజ్ఞునకును
మూలంబు దెలియదు । ముమ్మూర్తులై జగముల
సృష్టించి తీరల పైఁ । జిత్రములగు
లాడించి జీవుల । కంతంబుగనరాని
భవసాగరంబునఁ । బారమైచు
నెంతటిసాహసం । బెఱిఁగినవారికి
శివవిష్ణుగాదె యీ । విషయవాంఛ
చిక్కులనీనాన నిఁకనైనఁ । జేరఁదీసి
భవముఁద్రోఁచి మమ్ము శాశ్వత । పదము నిమ్ము ॥కంజ॥ 4

ఎదికన్న నీరూప । మేపూట నెదిముట్ట
హర! నీదుపాదమే । యగుచునుంట
ఎదియన్న నీకథ । యేపూట నెదివ్రాయ
నభవ! నీచరితమే । యగుచునుంట
ఎదివిన్న నీనామ । మేపూట నెదిత్రావ
నధిప! నీతీర్థమే । యగుచునుంట
ఎదితిన్న నీయెంగి । లేపూట నెదిసేయ
నార్య! నీసేవయే । యగుచునుంటఁ
గలుగఁజేయుము కలుషంబుఁ । దొలఁగఁద్రోయు
మలరఁజేయుము సంతోష । మవ్విమేడ! ॥కం॥ 5

శమపారఁగతుఁ గాని । వెడవెడ రక్షించు
పసిబిడ్డడను భక్త । పారిజాత!
చదివించి గురువిద్య । సాధింపఁజూపిన
ప్రియశిష్యుఁడను సుధా । మయ శరీర!
సద్గోష్ఠి సత్యవి । చారంబు నొసఁగిన
దాసానుదాసుఁడ । ధనదమిత్ర!
యానందమాయువు । నైశ్వర్యమిడి ప్రోచు
శ్రీవారివాఁడను । శ్రీనివాస!
పుట్టిపగవాఁడినేలవ । దేల నన్ను
నమ్మితిని లాఁతినని త్రోయు । నాయమగునె ॥కంజ॥ 6

సత్యవిచారమే । సంసారహరమంచు
సాధుసద్గోష్ఠియే । సారమంచు
జీవకారుణ్యమే । శ్రేష్ఠవర్తనమంచు
భావసంపత్తియే । భాగ్యమంచు
సౌజన్యభావమే । సత్యజీవనమంచుఁ
బూర్ణసంతుష్టియే । భోగమంచు
సద్ధర్మనియమమే । సద్వివేకంబంచు
స్వామిసంసేవయే । సౌఖ్యమంచు
తెలుఁగఁజేయుము మఱువక । మెలుకనగుచు
మఱుఁగివిరమింపకుండఁగ । గఱపుమయ్య ॥కంజ॥ 7

అమృతకరుండవు నీ । యవతంసకుసుమంబు
పరితాపభయమేల । భక్తపాల!
యాకాశగంగ నీ । యూఁదలవాసిని
కలుషభయంబేల । కలినిహంత!
యన్నపూర్ణమ్మ నీ । యర్ధశరీరిణి
క్షుత్తృష్ణ భయమేల । సుప్రసన్న!
యక్షేశ్వరుండు నీ । యత్యంతమిత్రుఁడు
దారిద్ర్యభయమేల । ధర్మనిలయ!
యేదిలోపంబునాకింక । నీవుగలుగ
మాప్పుఁడప్పితి నీపాద ! ముల భజింతు ॥కంజ॥ 8

ఎడలేనినీచింత । యే సత్పథమని
తెలిసియొనదియేమొ । తెలియలేక
తాలుమాఱగుచుఁబె । త్రనమంచు ధనముయౌ
వనమంచుఁబలువిధ । వాంఛలఁబడి
చెడివెఱ్ఱినైతిని । జిత్రమైయరికట్టి
బాధింపుచున్న దీ । భవమహత్వ
మేమనిచెప్పుదు । హేయమై జీవన
మలనటుఁబుట్టించి । కలుషమయ్యె
నింతనాపూర్వపాపమో । యేమిసేతు
నోముమింకపిలాఁప [illegible] ! [illegible] ॥కం॥ 9

తెలిపితివింతయుఁ జేటు తెల్లంబయ్యె
నీకనీవఁగాఁ గాని । యీభవాబ్ధి
దిక్కై దిలపియుఁప । ధీరుండెవండగుఁ
దెలియ నినాఁడుఁదుఁ । ముల విధానఁ
గడపితినాఁగాక । గౌరీవరా నీదు
పాదార్చనలుసేయు । భవ్యమతికి
భవములు బిరిగొని । బాధించి కలఁపనిన్
వాఁకొని వినికని । వలలు బెల్ల
నీదుపదములసేవించి । నీచుఁడైన
నేమిగలదింకనీవ న । న్నేలవలయు ॥కంజ॥ 10

పుట్టితిఁ జెఱిగితి । బుద్ధనెఱిఁగితి
భవదీయకరుణచే । బ్రహ్మవాదు
లచ్చటచ్చటఁ దోఁచి । యంతయుఁ జెప్పిరి
కొన్నాళ్ళుబరిచితిఁ । గొంటినేఁటి
కనుభవించితి దుఃఖ । మంతయుఁ దెలిసెను
భవములోఁగుట్టెల్ల । బయలు పడియె
మఱునాఁటికెప్పుడేన్ । మఱివద్దుచాలును
బుట్టుటగిట్టుట । భువనరూప
నీదుపదసాక్షియే కాంక్ష । లేదు నిన్నుఁ
గొలుచుచుంటయె నిత్యముఁ । గలుగఁజేయు ॥కంజ॥ 11

దుఃఖంబులకు మూల | ము ప యీసంసార
మతిఘోరమొక్కింత | హాయిలేదు
కీడులకూటము | గోడునకాలయ
మొకయెడ శుభమునిం | కొకవంక
నశుభములును నెడ | మాడక చనుచుండు
బంధమింతంతని | పలుకరాదు
మేఘాలునాయాశ | లాఘుంబులై వృథా
గలుగుచుఁజిక్కులఁ | గలుపుచుండు
నిటులనినుఁగొనియాడుట | యిద్ధచరిత!
యీవెయిన్నియుఁబోఁగొట్టు | యేలవలయు ||కంజ|| 12

కాలంబసాధ్యము | కారణంబనిపించుఁ
బోల్క మెప్పట్లను | బోధపడదు
కర్మసౌఖ్యంబింత | గాలేదు పుట్టుట
కాదిమబీజంపు | టంకురంబు
దారాసుతాదులు | దర్పకాంతాపరుల్
ధనము నానానర్థ | దాయకంబు
దేహంబుమలమూత్ర | మోహరోగాదుల
మయమమాయువాకదు | మాయలాఁడి
మేదిసుఖమింకఁబుట్టుట | లేలచావు
లేనిగతిఁజూపియడుయ | జ్ఞానమిమ్ము ||కంజ|| 13

పెనురొంపిఁజిక్కిన । యెనుమట్లుమోహంపు
టవలునన్ బడికదు । నలసిసొలసి
తరియించుటెట్టులో । తరుణంబుఁదెలియక
పేరాసనిసనడఁ । బిలుకుమారి
దిక్కెదిగానక । పెక్కుదో(ౖ)వలఁబోఁకి
ఫలతఁగష్టంబల । వించుచున్న
దీనుండనీవనా । దిక్కనీ నమ్మిన
దానుండఁబెసచెపిఁ । దార్చఁబోక
వినిదయన్మించి నిత్యవి । వేకమిచ్చి
చిరతరానందపదవిని । జేర్చుమయ్య ॥కంజ॥ 14

ఏయద్వితీయుఁడీ । యెల్లజగంబులఁ
బుట్టించి రక్షించి । ద్రుచ్చుచుండు
ఏదేవదేవుఁడీ । యెల్లజీవులకును
దల్లియుతండ్రియై । దండనుండు
ఏయిద్ధచరితుఁడీ । యెల్లయిష్టార్థము
లిచ్చి లోకంబుల । నేలుచుండు
ఏజగన్నాథుఁడీ । యెల్లకర్మములకు
ఫలదాయకుండయి । పరఁగుచుండు
అట్టిపరముండవగు నిన్ను । నర్చసేసి
కలఁతఁజెంబడకేలయీపాటిఁ । గావవయ్య ॥కంజ॥ 15

నీనామపఠనమే । నీమంబుగలవాని
పురుషత్వమే పుణ్య । పూరితంబు
నీపాదభజనమే । నిష్ఠగాఁగలవాని
జీవనమే శుద్ధ । జీవనంబు
నీకథాశ్రవణమే । నియతిగాఁగలవాని
జన్మమేసార్థక । జన్మమగును
నీభక్తసంగమే । నిత్యంబుఁగలవాని
చరితమేపావన । చరితమగును
గాకవేరేమిఁగలదు నీ । కన్నదేవ!
యంతయునునీవె నీవార । మందరమును ॥కంజ॥ 16

పాటించి నీనామ । పారాయణముసేయు
ధన్యాత్మునకు భవ । తాపమున్నె
హాయిగానీకథ । లత్యంతమును విన్న
మహనీయునకు నన్య । మమతలున్నె
మనసిచ్చి నీదాస । జనులతోభాషించు
సత్వాత్మునకుదుఃఖ । జాడ్యమున్నె
సంతోషమునను నీ । చింతఁగాలముఁబుచ్చు
బుద్ధిశాలికి మఱు । పుట్టువున్నె
యెంతభాగ్యము నీసేవ । లెంతసుఖము
మఱపురాదయ్య వృద్ధిగా । మనువుమయ్య ॥కంజ॥ 17

త్రిపుటియుఁదానయి । చపలబాహ్యముఁజూపి
విశ్వుఁడై యెవ్వఁడు । వెలయుచుండుఁ
కల్లజగంబులఁ । గల్పించిమేల్కొల్పి
తైజసుఁడై యెవం । డోజమెఱయు
అంతయుమాయించి । యజ్ఞానసుఖనిండి
ప్రాజ్ఞుఁడై యెవ్వఁ । డేపారుచుండు
ఎదిలేక తానయి । యొక్కటియైయెఱుకయై
పరమాత్ముఁడై యెవం । డరసియుండు
అట్టినిన్నుఁబ్రస్మరియింతు । నఘముఁదొలిచి
భవముఁబోవ్రేల్చి నన్నుఁగా । పాడుమయ్య ॥కంద॥ 18

నీపాదభజనమే । నెమ్మిఁజూపంబెఱుఁగక
మూఢులై యేటికో । మూరియుచుంద్రు
నీకథల్ వినుటయే । నీతియుం దెఱుఁగక
దేబెలై యేటికో । తిఱుగుచుంద్రు
నీచింతనుండుటే । నేమముం దెఱుఁగక
పశువులై యేటికో । పంతగింతు్రు
నీపాటఁబాడుటే । నిష్ఠయుం దెఱుఁగక
పెళుచులై యేటికో । ప్రేలుచుంద్రు
నిన్నుఁదెలియనివారు దా । నున్నరూపు
నెఱిఁగిసుఖయింపఁదరమె లో । కైకనాథ! ॥కంద॥ 19

చింతించినను నిన్నె । చింతింపఁగావలె
నిచ్చిన నీవయే । యీయవలయు
సేవించినను నిన్నె । సేవింపఁగావలె
నేలిన నీవయే । యేలవలయుఁ
బాటించినను నిన్నె । పాటింపఁగావలెఁ
బ్రోచిన నీవయే । ప్రోవవలయుఁ
జేపట్టినను నిన్నె । చేపట్టఁగావలెఁ
దనిసిన నీవయే । తనుపవలయుఁ
గాక యితరుల వేఁడినఁ । గలదె సుఖము
ఫలము లొందఁగూడునె భవ । బాధ చనునె ॥కంజ॥ 20

దోషాటవీమహో । ద్ధురపావకంబు నీ
నామసంస్మరణంబు । కామదహన!
ఆర్త్యంధకార తీ । వ్రాంశుప్రకాశంబు
భవదనుచింతన । బ్రహ్మరూప!
భవబంధజీమూత । పటలసమీరంబు
యుష్మత్కథాలాప । ముగ్రభీర!
దుఃఖభూధరచక్రి । దుర్వారభిదురంబు
తావకీయార్చన । ధర్మనిలయ!
ఇంతయేటికి నీభక్తి । యే సమస్త
విద్యలకుదొడ్డయది లేని । వెఱ్ఱులేల ॥కంజ॥ 21

కోర్కెలెవ్వియులేవు । కొనసాగవంచును
దలఁకేలనిన్ సదా । తలఁచుచుందు
ఆపదలుండుట । నరయుమనీదయా
కలనరానిన్నని । కొలుచుచుందుఁ
గాలత్రియంబును । గణియింపనెప్పుడుఁ
బ్రియఁతండ్రియని । పిలుచుచుందు
ఎదియెట్టులోయని । యెఱుఁగంగఁజింతింప
నీసేవకులచెంత । నిలుచుచుందు
దైవమాయంచుఁబలుమారు । దండమిడుదు
నేదియెటులెంచియేలెదో । యీవెదిక్కు ॥కంజ॥ 22

పరమేశ! నీనామ । పారాయణముసేయు
భాగ్యమెన్నఁడునాకుఁ । బట్టునొకొ
లోకేశ! నీకథల్ । వాఁకొనఁగలయట్టి
పుణ్యమెన్నఁడునాకుఁ । బొందునొకొ
శ్రీవాస! నీచింత । చే జీవనముసేయు
ఘనతయెన్నఁడునాకుఁ । గల్గునొకొ
గౌరీశ! నీభక్త । కైవారములుసేయు
నలవియెన్నఁడునాకు । నబ్బునొకొ
దేవనీవాఁడనై నీదు । సేవసేసి
పూర్ణమునుజెంద నాకెప్డు । పోలునొకొ ॥కంజ॥ 23

ఎల్లలంబూనిన । నిష్టమేయువుంగాని
మూర్ఖసాంగత్యంబు । మొనయనీకు
ఏపసంగలపిన । నీప్సితంబవుంగాని
కపటులమైత్రిని । గలుగనీకు
ఎల్లొంపదలంచిన । నియ్యకోలవుంగాని
చెనటులసంగతిం । జెందనీకు
ఎట్లాదరించిన । నిచ్ఛయేయువుంగాని
గర్వులతోంబొత్తుం । గలుగనీకు
దండమర్పింతులాంతిని । దార్చుంబోకు
దైవమా చేర్చు నీదండం । దండ్రివగుచు ॥కంద॥ 24

గౌరీశ! నీకథా । కర్ణనంబే కాని
యొండెద్దిదలంపక । యుండనిమ్ము
పరమేశ! నీనామ । పారాయణమె కాని
యొండెద్దివలుకక । యుండనిమ్ము
సర్వేశ! నీపదా । బ్జములసేవయె కాని
యొండెద్దివలుపక । యుండనిమ్ము
లోకేశ! నీసదా । లోకనంబే కాని
యొండెద్దియరయక । యుండనిమ్ము
దేవ నీవాండనా జేండ । నీవచూడం
బెరనుగానియూడ విడవాండ । నరసినాండ ॥కంద॥ 25

నీనామమేకదా! । నిఖిలరోగములకుఁ
బరమౌషధంబగుఁ । బరమపురుష!
నీభక్తియేకదా! । నిఖిలతాపములకుఁ
జందనోదకంబగుఁ । జంద్రజూట!
నీసేవయేకదా! । నిఖిలదోషములకు
నభ్రవాహినియగు । నభ్రకేశ!
నీచింతయేకదా! । నిఖిలదుఃఖములకు
శాంతిధామంబగు । శాంతిరూప
నీస్వరూపానుసంధాన । నిత్యయోగ
యుక్తియేకద భవవార్ధి । కుగ్రవహ్ని ॥కంజ॥ 26

ఉద్యోగమనిమది । యుప్పొంగఁగాఁబోను
గౌరవంబనియెదు । కాంక్షలేదు
బలగమంచును బుద్ధి । పారదుచిత్తంబు
ధనమార్జనముసేయఁ । దరలనీదు
ఫలములకైయాశ । పరఁగదుయౌవన
మనియెదు చింతెర । వంతలేదు
భోగమంచును గోర్కె । పుట్టదు స్వర్గాది
పదవులపైనిచ్చ । పరఁగఁబోదు
ఏదియునులేదు నీచింత । యె సతంబుఁ
గలిగియుఁటకు మనసయ్యెఁ । గావుమయ్య ॥కంజ॥ 27

కొన్నాళ్లుగర్భానఁ । గుతలంబుపైఁబడి
కొన్నాళ్లుబాల్యానఁ । గొన్నినాళ్లు
దారేషణన్ జిక్కి । తరుణంపుఁబ్రాయానఁ
గొన్నాళ్ళువిషల । గొడవలోనఁ
గొన్నాళ్లువిత్తంబుఁ । గూర్ప ప్రయత్నానఁ
గొన్నాళ్లుచుట్టాలి । కొలువులోన
నేగెముప్పదియొకం । డేఁడు లీనాఁటికి
సంసారమునఁగల్గు । సారమెల్లఁ
దెలిసెభవమింకఁజాలును । గలదినాలఁ
బూర్ణతృప్తిభవచ్చింతఁ । బొదలఁజేయు ॥కంజ॥ 28

ఏనాఁటికైన ని । న్నేకొల్చెదనుగాని
యితరులవేఁడఁగ । నియ్యకొనను
బాటించియెందరు । వలికిననేమేని
గైకోను నీపద । కాంక్షఁదక్క
విసువను నీవేమి । వెట్రఁబుట్టించిన
భవదీయనుతులు నా । పాలివంతు
పాలముంచుజలానఁ । బడఁద్రోయు నీకంటెఁ
బ్రభుఁడొక్కరుఁడులేఁడు । భయముతేదు
దైవమా! యేమిసేయుంగఁ । దలఁచినావొ
నీదుపదసాక్షియేమైన । నీవెసుమ్ము ॥కంజ॥ 29

పుట్టినయప్పుడే । గిట్టినసేముగుఁ
దరుణమూఁదునఁజావఁ । దగవుగలదె
మూఁగయైపోయిన । నేగదే యాయువు
గ్రుడ్డియైయుండుట । క్రొత్త మగునె
వెఱ్ఱులైయుండుట । వింతయేగతిలేని
బానిసలై యుంట । పరఁగఁబోదె
రోగులై యుండుట । రూఢియేయవుఁగదా
శాంతులై యుండుట । చూడఁబోమె
ఇన్నియునులేక ప్రాణము । నన్నమిచ్చు
నిన్నుఁగొలువనిబ్రతుకేల । నిర్మలాత్మ ॥౮౦॥ 80

పదికోట్లధనమున్న । భాగ్యవంతుండయ్యు
నీసేవలేకున్న । నీచుఁడగును
భాష్యాంతముఁగన్న । పండితుండయ్యును
నీసేవలేకున్న । నీచుఁడగును
దిగ్విజయముఁగొన్న । దేశాధిపతియయ్యు
నీసేవలేకున్న । నీచుఁడగును
సిద్ధులన్నియుఁగన్న । చిరజీవియయ్యును
నీసేవలేకున్న । నీచుఁడగును
ఎన్నియున్నను నీసేవ । లెఱుఁగకున్న
మనుజుఁడేయాతఁడొకరీతి । యెనుముగాక ॥౮౧॥ 81

నీసేవనానిష్ఠ । నెఱడినవారలే
ధన్యాత్ములలఘు లు । దారమతులు
సౌజన్యనిధులు వి । చారణాతీతులు
చరమార్గవిదులు ప్రి । జ్ఞానఘనులు
పెఱవారలేటికి । వెడఁగులై యేమెమొ
గొడవలనాయువు । గొఱఁతవడఁగ
నెఱలఁగాంచిన మాల । తెఱగున నీల్గుచుఁ
జచ్చుచుఁబుట్టుచు । శాంతిలేక
దుఃఖవారాశిమున్గుచుఁ । దూలుచుందు్రి
చిత్రమిది నిన్నుఁగొలువక । చెడెదరిట్లు ॥కం॥ 32

తగవులఁదీర్చుచు । ధనవంతులై యుండి
నినుఁగొల్వకున్నను । ఘనతకలదె
పౌరుషంబులుగల । బంటులై పోరాడి
నినుఁగొల్వకున్నను । ఘనతకలదె
నేర్పరులైవృథా । నీల్గుచు గడిమించి
నినుఁగొల్వకున్నను । ఘనతకలదె
పెద్దలైదీనులఁ । బీడించిమేలొంది
నినుఁగొల్వకున్నను । ఘనతకలదె
పట్టివివియేల నీపద । పద్మసేవ
యొందుచాలదె యిదుమిదే । దండమిదుదు ॥కం॥ 33

ప్రాణులకనుకూల । భద్రంబులిడిమొడి
ప్రభుఁడవంచెఱుఁగదఁ । బరమచరిత!
సర్వాంతరాళసం । చారివంచును నీకు
నాటిఁగింపఁదలఁపనే । మేనియుభవ!
కోరనొక్కటితప్ప । కొనియాడుకే మీఁద
నీదయారసమె నా । కేదికొఱఁత
పట్టితినీపాద । పద్మముల్ బుట్టితి
గిట్టితిననుకొంటిఁ । గీడులేదు
నీదుదాసులకనివింటి । నేరములను
దలఁపకేప్రోవుమంటినన్ । దనువుమంటి ॥కంజ॥ 34

లోకులుగాకులు । చీకాకులిడఁబోదు
రన్యాయమునకును నై । యులఁకుచుందు
రెఱుఁగరుయమబాధ । లేమాటఁదెలియరు
గలఁతలుమెండు । నిష్కపటిలేడు
నిజమాడకుండిన । నిందింతురి నిజమాడ
నెగ్గుజనించున । దేమికతము
నీమాయఁదెలియఁగ । నేరరాదేకి
నైహికమొకవింత । యాటయయ్యె
నిన్నియునుజూడ నాకేది । తెన్నులేక
నిన్నుచేరితిఁబ్రోవుమా । పన్నరక్ష! ॥కంజ॥ 35

నీదాసుఁడనుగాని । నేనివ్వఁడనుగాను
కొలిమాలఁ జేయకో । కుటిలహరణ!
నీసుతుండనుగాన । నిన్నేలవిడుతును
బ్రోవవేటికినన్ను । భువనభరణ!
నీవాఁడనై యుండి । నీసేవసేయునే
పాలింపరావేల । పరమచరణ!
నీసృష్టినయ్యును । నిన్ జేరకుందునే
యాదరింపవదేమి । యఖిలకిరణ!
భవవిమోచన నీపాద । పద్మభజన
మఱువమఱువను నీసాక్షి । మదనదమన! ॥కంద॥ 36

ఏకర్మఫలమున । నీపుట్టువయ్యెనో
యెంతకాలంబిట్లు । లేగవలెనో
ఎప్పుడేనాఁటికి । నేదియోనీచిత్త
మంతయుఁ దెలియుంగ । నగునునీకె
నీచేతిబొమ్మను । నిన్ను మఱచినట్లు
మఱువవునీదయఁ । బఱదినావు
రక్షింపఁబడితిని । శిక్షయుఁదెలిసెను
భౌతికమన్నను । భయముగలిగె
నలసితినిదుఃఖమడఁగించు । మమృతపదవి
నిమ్ముతండ్రీ! గతాఘము । లెన్నఁబోకు ॥కంద॥ 37

ఏకర్మఁజేసిన । నేమగునగుఁగాక
నిష్కర్మిగానుంట । నేర్పుమయ్య
ఏభోగముండిన । నేమగునగుఁగాక
నిర్భోగిగానుంట । నేర్పుమయ్య
ఏకామముంచిన । నేమగునగుఁగాక
నిష్కామిగానుంట । నేర్పుమయ్య
ఏవాదులాడిన । నేమగునగుఁగాక
నిర్వాదిగానుంట । నేర్పుమయ్య
ఈవనాయయ్యవయ్య హో । నీయవయ్య
అభయమీవయ్య కరుణార । సాబ్ధివయ్య ॥కంజ॥ 33

ఏనొకర్దాసుండ । నేకానుగర్వని
శమదమాదులెఱుఁగు । శక్తిలేను
తలపోయనాకేది । ధైర్యంబు తత్త్వమ
సీత్యాదివాక్యార్థ । మెఱుకవడెనె
భక్తుఁడనాయేది । భవబంధమోచన
కలిగెనాలోలోన । వెలినిగాన
ఎయ్యదితెరువొక్క । యెఱిఁగినవాఁడనే
కాలత్రియాతీత । గణనకలదె
అజ్ఞుఁడనుజేతఁగాదేమి । యొనరఁజేతు
లొగ్గివేఁడితి దీనుఁడ । నోముమయ్య ॥కంజ॥ 39

అజ్ఞానినై దుర | హంకారమునఁగను
గర్వించిపెద్దలఁ | గలఁచినాఁడఁ
గామినై మాయాజ | గత్తు సత్యమ్మని
జముఁడనై కాలంబు | జరిపినాఁడ
రాగినై మమతచే | రంజిల్లి మర్మార్గ
చిత్తతజని వృథా | సేసినాఁడ
లోభినై యేమేమొ | లోలోనఁజింతించి
కొఱమతినై నిన్ను | మఱచినాఁడ
ఏదినాయొప్పుతప్పని | యెన్ననేల
తప్పులనుదిద్దిన్ బ్రోవఁ | దగవెనీవు ॥కంజ॥ 40

గాడిదబరువులీ | ఘనతలునాకేల
పేరాసలేటికా | పేదబ్రదుకు
కంఠశోషణలేల | గంభీరవాక్కులు
ధనమదేటికి దుఃఖ | దాయకంబు
కులమేల నిర్బంధ | ముల యిక్కు వివిధంపు
వేషభాషలవేల | వెఱ్ఱితనము
గర్వంబునాకేల | గౌరవభంగంబు
పలుపోఁకలేటికి | పామరంబు
అష్టమదములఁజిక్కి ని | కృష్టగతిని
బొందుకష్టాత్ములన్‌గంటేఁ | బ్రోవుమంటి ॥కండ॥ 41

పనిమాలి సిత్కంబుఁ | బరసేవసేయుచు
నీచుఁడనైతినో | నిఖిలదక్ష!
దయమాలి జీవుల | దండించి ఖండించి
పాపుఁడనైతినో | భక్తపక్ష!
కొఱమాలి పెద్దలఁ | గొనియాడక త్యజించి
ద్రోహుఁడనైతినో | దుష్టశిక్ష!
మతిమాలి నీమహా | మహిమలు వినలేక
మూఢుఁడనైతినో | భువనరక్ష
చెడితి దిక్కెద్దియును లేదు | చేకఁ దీసి
మనుపుమింక మీఁదఁ దెలిసెనిన్ | మఱువనయ్య || కంజ || 42

ఆత్మాపరాధము | లత్యంతము గఁ జేసి
పైవేషములు సూపు | భ్రష్టుఁడేను
స్వార్థమెలోలోనఁ | జదువుచు బూటక
కనికరింపులు సూపు | కష్టుఁడేను
జడిముడి మనసులో | నిడుకొని పెఱవారి
దోషంబులను నెంచు | దుష్టుఁడేను
మోహంపు సందడి | మునుఁగుచు వైరాగ్య
నామంబు వాఁకొను | నష్టుఁడేను
దైవమాయింక నాతప్పుఁ | దలఁపనేల
ఫలువెట్లున్న నీతత్వ | మెఱిఁగినాఁడ || కంజ || 43

కడుదోషములఁజిక్కి । చెడితిశుద్ధినొనర్చి
సాలోక్యమీయుమో । సరసభావ!
అతిదుఃఖములసుడిక్కి । యదరితిగతిఁజేర్చి
సాన్నిధ్యమీయుమో । సత్కలాప!
బహువేషములఁజిక్కి । భ్రమసితి మతిఁగూర్చి
సారూప్యమీయుమో । సాక్షిదీప!
పలుదోవలన్దొక్కి । బడలితిఁదెరమూర్చి
సాయుజ్యమీయుమో । సత్యరూప!
బ్రహ్మపదవిమ్ము దుఃఖము । వాయనిమ్ము
గమ్ము దాతవుఁగన్నీలు । కొమ్మురమ్ము ।కం॥ 44

జన్మమిచ్చితి మంచి । జాతిఁబుట్టించితి
వారోగ్యమిచ్చితి । వాయువిడితి
చదివించితిన్నియు । సమకూర్చి భవవార్ధిఁ
బడవైచియిట్లేల । భ్రమయఁజేతు
దయఁజూడుమూర్తుల । దండింపనింకేల
ముచ్చిచ్చుకాకల । మూల్గుచుండ
నాకేమియనవచ్చు । నాభీతిఁజెఱుఁగవు
గాకేమిధరియింపఁ । గలవొచూడు
పైఁపనిందాక వెట్టిగా । సలిపినావు
తెలిసెనిఁక నైనఁబ్రోవుమో । దీనరక్ష ।కం॥ 45

చిత్తయోగమె యోగ । వృత్తియంచెఱుఁగక
వృత్తిమై యేమేమొ । వెదకుచుందుఁ
తన్నెఱుంగుటె నిజ । ధర్మమంచెఱుఁగక
ధర్మినై యేమేమొ । తలఁచుచుందుఁ
త్యాగియౌటయె మహా । భోగమంచెఱుఁగక
భోగినై యేమేమొ । పొందుచుందుఁ
బరుసమాడమియె ని । ష్పాపమంచెఱుఁగక
పాపినై యేమేమొ । పలుకుచుందుఁ
దెలియలేకుంటి నైఁనినా । దిక్కుఁజూచి
జడిమసడలించుమిదె నమ । స్కారమయ్య ॥కంజ॥ 46

పనులెన్నొ చేయుచు । భ్రమసియుందుదుఁగాని
నీపనిఁజేయుంగ । నోపనేను
చూపులెన్నియొ చూచి । సొక్కియుందుదుఁగాని
నీచూపుజూడంగ । నేరనేను
రుచులెన్నొ చూచుచు । రోసియుందుదుఁగాని
నీరుచిఁజూడంగఁ । గోరనేను
మాటలెన్నియొ యాడి । మఱచియుందుదుఁగాని
నీమాటలాడంగ । నేర్వనేను
ఎంతపాపినొ నీచింత । మెఱుఁగలేను
మూఢజనుఁడను క్షమియించి । మోక్షమిమ్ము ॥కంజ॥ 47

చర్చలన్నియుసల్పి । చర్చింపరాదు నీ
చర్చయేబ్రహ్మమో । సదయహృదయ!
చేఁతలన్నియుఁజేసి । చేయంగరాదు నీ
చేఁతయేచిత్రమో । శ్రీనివాస!
పోఁకలన్నియుఁబోయి । పోవంగరాదు నీ
పోఁకయేపూర్ణమో । భువనరూప!
చింతలన్నియుఁగల్గి । చింతింపరాదు నీ
చింతయేపుణ్యమో । చిద్విలాస!
ఎంతఘనమెంతసుఖము । నిన్నెఱిఁగిమనుట
మేటి యనితోఁచె విడుపనే । నాఁటికైన ॥కంజ॥ 48

ఒకపోల్కినుండవు । సకలంబునీవయై
యొకఁడవై సాక్షివై । యుందుదేవుడు
నేనెంతయజ్ఞుఁడ । దీనుండఁదెలియంగ
నావశంబే నీవు । బోధింపకున్నఁ
గలకాలమొకరీతి । గానుంపఁబాడియే
దానుండనాకొప్పు । తప్పులేల
ఎదిరెఱుంగకయున్న । నింతయునీవని
తెలిసితినింకేమి । తెలియవలయు
నేటికీజాలమెవ్వఁడైన । నేలకున్నఁ
తెలియదొండేమియును నీదు । తలఁపుకంటె ॥కంజ॥ 49

ఏపాపములసేయ । నేచేయువాఁడనే
క్షమియించుమోదేవ! । శరణుశరణు
ఏనేరములుసేయ । నేచేయువాఁడనే
క్షమియించుమోదేవ! । శరణుశరణు
ఏఘోరములుసేయ । నేచేయువాఁడనే
క్షమియించుమోదేవ! । శరణుశరణు
ఏమోసములుసేయ । నేచేయువాఁడనే
క్షమియించుమోదేవ! । శరణుశరణు
చేసితినిదోసెల్లతెలియక । చేయనింకఁ
గొలుతునిన్నుమఱేమియుఁ । గోరఁబోను ॥కంజ॥ 50

విషయరూపాఖ్య వి । భేదంబులటువెట్టఁ
బరిపూర్ణమూర్తివై । వఱలినావు
విశ్వాదిజీవుల । వివిధత్వమెడఁద్రోయ
నద్వితీయుండవై । యలరినావు
కార్యకారణముల । క్రమమెల్లఁదిలకింప
నిష్కారణంబవై । నెగడినావు
స్మృతివిస్మృతులసాక్షిఁ । జింతించితెలియంగఁ
జిత్ప్రకాశంబవై । చెలఁగినావు
నిన్ను నేరీతి నేమని । యెన్నుకొందు
భావభావంబుమెనధా । తలఁచుకంటె ॥కంజ॥ 51

మంత్రిమూర్తి వటంచు । మదినెంచిపతియింప
జడమయిశబ్దము । సత్యమయ్యె
ధ్యానమూర్తి వటంచు । మానిసై భావింప
మఱువయిచిత్తము । మాయయయ్యె
సగుణమూర్తి వటంచు । సాధించివీక్షింప
నిచ్ఛయైదృశ్యము । దృశ్యమయ్యె
విశ్వమూర్తి వటంచు । విశ్వసించిగణింప
కలయయి జన్మమే । కల్లయయ్యె
ఎన్నినిన్ గొల్చుటో లేక । యీవెనేనొ
యెఱుఁగరాకున్నదది తెల్పి । యేలుమయ్య ।శం॥ 58

అస్మద్గుణంబుల । నారయఁదలపేల
తెలియవానికడ్డు । తెరలుగలవె
పరిపూర్ణుఁడవు నిన్నుఁ । బొడఁగనవఁడోపుఁ
గరుణాకటాక్షముల్ । గడలుకొనఁగ
వీక్షించినామెఱల్ । వినవేల నీనుతుల్
కొఱగాములైనను । గొఱఁతగాదె
చేయించువాఁడును । జేయువాఁడును నేత
యును నీవు కర్మని । కుండునొక్కొ
మాయఁజడమయ్యె జీవుఁడ । మాయఁడయ్యె
నవరిఁదప్పనిశిక్షింతు । వేలవేల ।శం॥ 59

యమనియమాదుల । యనువెఱుఁగను మంత్ర
తంత్రమథోంకార । ధర్మమెఱుఁగ
షట్కమలంబుల । సత్వంబుదెలియను
నాదులఁదిలకించి । నడుపలేను
ముద్రలేవియురావు । భద్రాసనాదుల
చవిలేదు తీర్థప్ర । సాదమహిమ
తెలియఁగను నానాదు । లెట్టివోకనలేదు
నాదిక్కొక్కఁడే । నాఁటికైన
నీదనులిఁజేతునే నీవు । నీవెయనుచు
నిన్నుమఱువను నన్బ్రోవ । కున్న విడువ ॥కం॥ 54

తాపత్రయంబును ॥ దరలించి దయనెంచి
కాపాఁడజూడుమో । పాపహరణ!
ఈషణత్రయమును । నీర్గించిదయనెంచి
పాలిఁపఁజూడుమో । భక్తరక్ష
కర్మత్రయంబును । ఖండించి దయనెంచి
చేకొనఁజూడుమో । శ్రీకలాప!
వాసనాత్రయమును । వదలించిదయనెంచి
మనుపంగఁజూడుమో । మాన్యచరిత!
దుఃఖమడఁగించు వైరంబుఁ । దోఁపనీకు
మిమ్మునీసేవసతతంబు । నింతెచాలు ॥కం॥ 55

మేలెంచియెవ్వరేని । మేళ్ళేలటంచును
వాఁగొన్ననాకేమి । వచ్చునసుచుఁ
దూలించియెవరేనిఁ । గేలిసేయంగను
దొరకొన్ననాకేమి । దోసమనుచుఁ
బ్రేలించియెవరేనిఁ । బిచ్చివాఁడనుచును
దారొక్కన్ననాకేమి । దక్కవనుచు
లాలించియెవరేని । లగ్గుఁదెల్పంగను
వెంకొన్ననాకేము । వింతయనుచు
సర్వమున్వీడినన్ సదా । శరణువేఁడి
మొక్కి జీవించువాఁడనన్ । బ్రోవుమయ్య ॥కం॥ 56

ఎన్ని శాస్త్రంబుల । నెంతెంతచదివిన
నిన్నేవచింపుచు । నున్నవయ్య
ఎందరగురువుల । నెట్టులడిగిన
సర్వంబునీవగా । చాటిరయ్య
ఏసాధుజనులతో । నెట్లుపరిసంగింపఁ
బరమార్థమీవని । పలికిరయ్య
ఎన్నిభావంబుల । నెందాఁకఁజింతింప
మిన్నయైనీరూపె । మిగిలెనయ్య
ప్రోవఁగదవయ్యనాపాలి । పుణ్యమయ్య
చేరఁజెఱనయ్యనన్ముక్తుఁ । జేయుమయ్య ॥కం॥ 57

శ్రవణాదులెఱుఁగని । భవబద్ధుఁడీనీదు
పుత్త్రుఁడో మహనీయ! । పుణ్యదాయ!
వాక్యాళినెఱుఁగని । వల్లవుఁడీనీదు
దాసుఁడో నిర్లేప! । ధర్మరూప!
సాధనాలెఱుఁగని చార్వాకుఁడీ నీదు
భక్తుఁడో భువనేశ! । పాపనాశ!
మనములనెఱుఁగని । మందజ్ఞుఁడీ నీదు
బంధుఁడో సంపూర్ణ! । పాండువర్ణ!
ఎఱుఁగనేమేని నీనుతు । లేశతంబుఁ
జేతు భవబంధమోచన । చేయుమయ్య ।కం॥ 5

వడిసన్న లేకుండ । సాక్షివై నీవుంటఁ
దెలియను మత్తెక్కి । తిఱుగుచుందుఁ
బ్రిక్కర్మఁ దలఁపను । బాగునేకోరుదు
సత్కర్మ లేమియు । సలుపఁబోను
మదియందు నీవుంట । మతిలేమి కపటంపు
బద్ధులఁగాలంబుఁ । బుచ్చుచుందుఁ
బ్రాణమన్నము నిచ్చు । ప్రభుఁడవంచుఁ దలంప
నేను నేననుచును । నిక్కుచుందు
నేమి సేయుదు నజ్ఞాన । మిట్లు చేసెఁ
దప్పు క్షమియించి రక్షించు । దండమిడుదు ।కం॥ 6

ఏమాటలాడంగ । నెట్లున నగుఁగాక
నీమాటలాడంగ । నేరరాదు
ఏయూహనుండంగ । నెట్లున నగుఁగాక
నీయూహనుండంగ । నేరరాదు
ఏచింతసేయంగ । నెట్లున నగుఁగాక
నీచింతసేయంగ । నేరరాదు
యేచూపుఁజూడంగ । నెట్లున నగుఁగాక
నీచూపుఁజూడంగ । నేరరాదు
ఎంతయజ్ఞానమిదియున్న । యేల నీదు
భక్తిలేకున్న దుఃఖంబు । వాయునెట్లు ॥శంక॥ 60

పాండిత్యమున్నను । ఫలమేమి నీధర్మ
మెఱింగింపవలయుఁదా । నెఱుఁగవలయు
గాయకుండైయున్న । ఘనమౌనె నీపాటఁ
బాడింపవలయుఁదాఁ । బాడవలయు
గురువయియున్నను । గొప్పతమే నీసేవ
మరగింపవలయుఁదా । మరగవలయుఁ
బదువరియైయున్న । సంభ్రమా నీకథల్
వినిపింపవలయుఁదా । వినఁగవలయు
ఎఱుఁగనేటికి పెక్కింటి । నేకమనుచుఁ
తెలిసినను జాతెయుండకయుఁ । తెలిసినట్లు ॥శంక॥ 61

భోగివైయొసలురుచుల్ । భుజియింప ఘనపరాని
నీనామమాధుర్య । మానఁజన్నఁ
జేరుకై యొకయింత । పెద్దైనలాభమే
సతతంబునీసేవ । సలుపకున్న
కయ్యపై హాయిగా । శయనింపఁగొప్పయే
సద్విచారిణసదా । జరుపకున్న
ధనరాశిపై నుండి । తర్కింపశ్రేయమే
సమ్మతదాసుఁడై । నడువకున్న
ఎన్నియున్నను నిన్ సదా । యెన్నకున్న
మన్నయానన్నిముక్తియు । నున్నయవును ॥కంజ॥ 62

మన్ననఁనెఱుఁగక । మతిమంతులనుదిట్టి
కేడింపలాభమే, । కీడుగాక
అజ్ఞానివైనీకు । నపరాధములుసేసి
నవిఘ్నసౌఖ్యమే, । రవ గాక
కుంఠవైజీవుల । సుఖమెఱుంగక కొట్టి
నిక్కనఁగుశలమే, । చిక్కుగాక
కలుషివైరిత్తగాఁ । గాలంబుఁబుచ్చుచు
నుబ్బనశ్రేయమే, । దెబ్బగాక
అనుచునివియెల్లవీడి నీ । యడుగుదోయిఁ
బట్టితినిఠోవుమింక । నోపరమపురుష ॥కంజ॥ 63

నీకుదాసులుగారు । నీదాసులనుజూచి
యోర్వలేరంతట । నూరుకొనరు
పనిబూనివికటముల్ । బచరింతుఱు దుదముట్ట
నారాటములుసేయు । నలమికొందుఱు
నిక్కచునీల్గుచు । నేనంచుఁబలవించి
యెఱుఁగరునీమాయ । నించుకంత
భాషించెదరు వృథా । భాషణంబులు విన్నఁ
బాడరు కల్యాణ । భావులగుచు
పరులఁగొలిచెదరీవన్నఁ ॥ బరిహసింతుఱు
భ్రమసిదుష్టాత్ములిఁకనేమి । వలుకఁగలదు ॥కం॥ 64

తానెఱుంగఁడు శౌరి । తగవులఁదీర్పంగఁ
బఱవెత్తుజానిన । పాటికాదు
మానవుండోకాఁడో । మతిలేదొనీవుంట
నెఱుఁగఁడో మత్తత । నెనసియుండుఁ
దనకంటెనీచుని । ధర్మాత్ముఁగానెంచు
సుజనులఁజుల్కఁగాఁ । జూచుచుండుఁ
చేరావ్రతిష్ఠయా । బెదబెదజీవించు
గతిలేకకొక్కొప్పు । కష్టపడును
దెలియదింకేమిసేయును । దులువకాకి
యెటులఁగానీవ నన్ముని । న్నరయనిమ్ము ॥కం॥ 65

ఏవేళనీసేవ । లేపారఁజేసెదో
    శుభదమైయావేళ । సొబగునించు
ఏపూటనీకథ । లింపుమై నుడివెదో
    మహదమైయాపూట । మహిమఁబెంచు
ఏజామునీభక్తి । నెనఁగియొనర్చెదో
    వరదమైయాజాము । వన్నెఁగాంచు
ఏతుట్టినీచింత । నెంతయునుండెదో
    సుఖదమైయాతుట్టి । శోభఁగాంచు
ఇతరములుపాపుదినముల । వేలనాకు
బ్రతుకుదినములఁజూపి కా । పాడుమయ్య ॥కం॥ 66

కామాదిగుణముల । ఖండించి యింద్రియ
    దశకంబువృత్తుల । తమకమడఁచి
చిత్తంబుదుర్వృష । యాతంబుగానీక
    యాలస్యవేగంబు । లణఁగఁద్రొక్కి
శమదమాదులఁగాంచి । సావధానతఁబెంచి
    భాండగతప్రదీ । పంబుఁబోలి
ఏకమైనీనాల । నెన్నక సంపూర్ణ
    దశనున్నఁగాక నీ । దర్శనంబు
గలుగునేయుతగోడవలఁ । గల్పశతము
బుట్టిచచ్చిననన్నేనిఁ । బొందియున్న ॥కం॥ 67

నీరన్నఁ జినుకన్న । నీర మేయగునట్లు
నీవన్న నేనన్న । నీవుగాదె
లేదన్నఁ గాదన్న । లేమియేయగునట్లు
కలయన్న నిలయన్నఁ । గలయ కాదె
రూపన్న రేఖన్న । రూపమేయగునట్లు
వెలుకన్న బయలన్న । వెలుక కాదె
మృత్తన్న ఘటమన్న । మృత్తికేయగునట్లు
సత్తన్నఁ జిత్తన్న । సత్తుకాదె
సత్యమెఱిఁగిన నీకన్న । సర్వమేది
తెలియకున్నాను నన్బోధించి । తెలుపుమయ్య॥కం॥ 68

హీనుండనేగానె । యీవాటఁ దెలియని
యవివేక మీరీతి । నలమికొనియె
పాపుండనేఁగానె । బంధంబు గలదను
నజ్ఞానమీరీతి । నావరించె
దీనుండనేఁగానె । దేవుఁడేడీయను
సంశయంబీరీతి । సంక్రమించె
అల్పుండనేఁగానె । యదియిదివేరను
భ్రాంతితత్వమీరీతిఁ । బ్రబలకొనియె
ఎంతగోరము నీవేను । నేకమనుచుఁ
దెలియనిన్నాళ్లులేకనైనఁ । దెలుపుమయ్య ॥కం॥ 69

పలువిధంబులునయి । బయలయిపూర్ణమై
శోభిల్లునిన్నెట్లు । చూడనగును
నేనయినీవయి । నీనాలునున్నమై
వెలుగొందునిన్నెట్లు । వెదుకనగును
పతుఁడెచితుడె । సాక్షిమాత్రుండవై
భాసిల్లునిన్నెట్లు । పట్టనగును
వేదసారంబవై । విశ్వరూపుండవై
దీపించునిన్నెట్లు । తెలియనగును
తుదియుమొదలీవె పూర్ణసం । తోషమీవె
ఆత్మయనసీవె వేయేల । యఖిలమీవె ॥కంజ॥ 70

ఉపదేశమిదియంచు । నూఁకొన్న నేదేని
నీపేరుచాలదే । నిఖిలమాయ
నముృఁడైభవదర్చ । నారతుండై యున్న
నెవఁడేనిఁజాలఁడే । యెల్లఁదెలుప
నిజమనియింతయు । నీవనికనుఁగొన్న
నేచాయలేవొకో । యీపుడోఁప
రోగియైదుర్గుణ । త్యాగియైవర్తింప
నెచ్చటఁగలుగవో । యెట్టులేనిఁ
గలవునీవని హృదయానఁ । గలవటంచు
నతముఁచలుపనివానికి । జన్మకలదె ॥కంజ॥ 71

కర్మలన్నియుఁ జేసి । కర్మిష్ఠి కాఁడు నీ
దాసానదాసుఁడు । ధర్మనిలయ!
కోఱితలెన్నియుఁ గల్గి । కోఱువాఁడు కాఁడు నీ
భక్తోత్తముఁడు సదా । భక్తపాల!
పలుపోఁకలను బోయి । పలుగాకి కాఁడు నీ
పాదార్చకుఁడు దయా । పాదహృదయ!
కులధర్మములు గల్గి । కులసంగి కాఁడు నీ
సేవైకపరుఁడు స । ద్భావరూప!
ఇంత యేటికి నీ మర్మ । మెఱిఁగియున్న
మనుజుఁడే సుమ్ము సర్వస । మ్మానితుండు ॥కం॥ 72

ఏ పాటఁ బాడిన । నేమగు నీ పాట
పాఠియై యుండిన । పండితుండు
ఏ మాట యాడిన । నేమగు నీ మాట
మఱి దప్పకుండిన । మాంత్రికుండు
ఏ బాట వీడిన । నేమగు నీ బాటఁ
బాటించుచుండిన । బ్రాహ్మణుండు
ఏ చోటఁ వేడిన । నేమగు నీ చోటు
వీక్షించుచుండిన । విద్వాంసుండు
ఎప్పుడే మేమి సేయుచు । నెట్టులున్న
నేమి యగు నీవ తానని । యెఱుఁగు బుధుఁడు ॥కం॥ 73

శోధించినను మహా । గాఢభావుండగు
తత్వజ్ఞుఁడేటికి । తప్పుఁడగును
సాధించినను సుధీబోధితాత్ముండగు
పండితుండేటికి । భ్రాంతుఁడగును
వేధించినను సద్వి । వేకయుక్తుండగు
మతిమంతుఁడేటికి । మమతుఁడగును
శోధించినను వేద । శాస్త్రవిజ్ఞుఁడగు
సాంద్రుఁడేటికి । యజ్ఞుఁడగును
దన్నునిన్నొక్కరూపుగాఁ । దలఁచుబుధుఁడు
మన్ననిన్నేకమైన నా । పన్నుఁడగును ॥కంజ॥ 74

కలవుశాస్త్రములనే । కములు శబ్దగాఢ
ములు సాహితీశక్తి । గలుగవలయుఁ
గలరుపెద్దలుచెప్ప । గానసమర్థులు మాట
కారులకహాముఁడ । గావలయును
గలరుసాధులుసూపఁ । గలమనియమ్ముఁ గన్
గొననవాజ్ఞానన । గోచరంబు
గలవన్నరూపంబు । గనరాదులేవంచు
వాఁగొన్నఁదానహో । లేకపోవు
నిన్నియునుజూడ నన్నియు । నున్నయమ్మ
నేనునీవమ్మెనీనాలె । యింతయమ్మ ॥కంజ॥ 75

ఊహించినీవని । యొకపరిఁదిలకింప
నఖిలంబునీవయై । నట్లుతోఁచు
పరానినైయొకతేప । నేననిభావింప
నఖిలంబుమాయయై । నట్లుతోఁచు
విజ్ఞానదృష్టిచే । వీక్షింపనొకతరి
నఖిలంబు సత్యమై । నట్లుతోఁచు
మోహినైయొకసారి । దేహయాత్రఁదలఁప
నఖిలంబుబంధమై । నట్లుతోఁచు
ఏమిసేయుదు నిందేద । మిథ్యమేదొ
యెఱుఁగఁగాదివ్యదృష్టి నా । కీయవయ్య ॥శం॥ 76

శిఖియనవహ్నినాఁ । జిచ్చనఁబావకం
బన్నను నగ్నియే । యయినయట్లు
రామగోవింద నా । రాయణ శివకృష్ణ
బ్రహ్మాదినామముల్ । బరఁగునీశ
అజ్ఞులుగొందర । పార్థముల్గల్పించి
శాస్త్రిచ్చలుఁగొన్ని । పలువఁగలిగి
భేదంబుసూచించి । వాదింతురిసత్యమే?
మతములేవి? దుష్ట । మతులుగాక
హరహరా! యాత్మవగునిన్ను । నరయలేని
వలవరింతలుగాకేది । పరమునీకు ॥శం॥ 77

షడ్గుణంబులఁజించి । షడ్గుణంబులఁ బెంచి
స్వానందినై యుండ । శక్యమగునె
సాధనంబులవీడి । సాధనంబులఁగూడి
హాయిఁజెందఁగ నెట్లు । లగును నాకు
నాల్గింటినిన్ గల్చి । నాల్గింటిపైఁబొల్చి
యేకమై యుండుట । యేలకలుగు
సర్వంబుగావని । సర్వంబునీవని
యెఱుక నైభాసిల్ల । నెంతవాఁడ
నేదియునఁ జేతఁగాదీవె । యేనటంచు
మ్రొక్కెదను స్తోత్రములుసేసి । మోక్షమిమ్ము ॥ కం॥ 78

పరమేశ్వరాయని । పాడెదనేకాని
మూఁగనై యేమేమొ । పొగులఁబోను
సర్వేశ్వరాయని । చదివెదనేకాని
వెఱ్ఱినైయేమేమొ । వెదుకఁబోను
శైవమాయని సదా । సేవింతునేకాని
జడుఁడనైయేమేమొ । సలుపఁబోను
దేవుఁడాయని దిశల్ । దిలకింతునేకాని
శుంఠనై యేమేమొ । చూడఁబోను
ఏదినాతప్పు నాతెల । కింతకాదె
కృతులిఁడను దప్పులెంచక । ప్రోవుమయ్య ॥ కం॥ 79

కడుఁజిక్కులోకులెఱుఁగాకులు వలికినఁ
బలుకవీయుదాను | బలుకఁబోరు
చెప్పినవినదోశ | చేటెఱుఁగరు న్వల్ప
మెఱుఁగుదురెంతయో | యెఱుఁగురీతి
వాదులాడుచునట్టి | యెదలకగతిలేని
యాడంబరముఁజూపి | యలముచుందు
బ్రహ్మభావనమందుఁ | బాదుకొల్పననాదు
స్వాంతంబుచలియింప | నాగెనయ్య!
చాలునీ మొండివాదుల | నఖ్యమింకఁ
బూర్ణమౌగానభవమిచ్చి | బ్రోవుమయ్య ॥కం॥ 80

నిన్నెఱుంగనియట్టి | దున్నలెవ్వరునుగా
రర్పించుదానులే | యరుదుగాని
నీకథల్ వినవట్టి | మూఁకలెవ్వరుగారు
గమనించుపెద్దలే | కఱవుగాని
నీనామమనలేని | దీనులెవ్వరుగారు
స్తుతియించుభక్తులే | సున్నగాని
నీమహత్తెఱుఁగని | నీచులెవ్వరుగారు
గుర్తించుసాధులే | కొఱఁతగాని
దేవ! నీమర్మమేరికిఁ | దెలియరాదు
పుట్టిచచ్చుట సహజమై | పోయెఁగాని ॥కంజ॥ 81

ఇల్లేలసాంబ నీకి । యిది వెఱ్ఱియనువారుఁ
దినఁడేమియని చుల్కఁ । గనెడివారు
ఈడనేయుండెనా । యెక్కడననువారు
రాతిపూజయటంచు । రగులువారుఁ
గవిచమత్కారంబు । గాకేమియనువారుఁ
గలరువారజ్ఞాన । కలితమతులు
సగుణనిర్గుణముల । సమభావమెఱుఁగరు
గాకనీకుడిలేని । గ్రామమేల
ఎఱుకపడ మాయఁకిలకని । యిట్లు తోఁచు
నిఖలజగదావనుండవు । నీవుగాదె ॥కం॥ 82

ఏయూరనీమూర్తి । యెసఁగుచునుండునో
యాయూరఁబుట్టుటే । యధికఫలము
ఏయూరనీపూజ । లింపుమెజరుగునో
యాయూరనుంటుటే । యమృతపదవి
ఏయూరనీకథ । లెప్పుడుజరుగునో
యాయూరబ్రతుకుటే । యధికసుఖము
ఏయూరనీయాత్ర । లేటేటజరుగునో
యాయూరనడచుటే । యమితఘనము
అట్లుకాకున్ననదియూరె । యడవికాక
వరులుజంతువులింకేమి । తెంపుగలుగు ॥కం॥ 83

ఎంతభాగ్యముసేసి । యీపుట్టువొందితో
యేనాఁటిపుణ్యమో । యిట్టులయ్యె
సామాన్యమేమూఢ । జనుఁడనై కేవల
పామరత్వంబునఁ । బడక నిన్ను
అధికమోయల్పమో । యర్చింపఁగల్గితి
గురుజనంబులఁగొంత । గొలువఁగంటి
ఇంకేమిగావలె । నేమనివర్ణింతు
నీవగాయిదియెల్ల । నిర్వహించి
శోధించితివి తుట్టతుదకేల । ప్రోవరావు
కొంచపుఁజన్నైన నీకవ । కీర్తికాదె ॥కంజ॥ 84

గుణములన్నియుఁగల్గి । గుణివికావెట్టుల
గుణయుక్తుఁడను నేను । గొలువఁగలను
గుణములుజడములు । గుణివైనయెఱుకీవు
జగమెల్లనెఱుకయై । సత్యమయ్యె
బంధమోక్షములంచు । భ్రమఁగొన్న దెఱుకయే
యెఱుకయేసాక్షియై । యెసఁగుచుండు
ఎఱుకయేయీదేహ । మిదికల్గునంతకు
గుణములెందుకుపోవు । గుణినికాను
భర్గయీచిత్రమేరికి । బయలువడదు
తెలుపుమచ్చంపుటెఱుకనై । వెలయుసరణి ॥కంజ॥ 85

ఎఱుకయుంచువచించు । జఱుఁగుచునున్నయే
యెఱుకంచువెఱ్ఱులై । యేలపలుక
ఒకఁడున్న నెన్నేని । యున్నట్లుతోఁచును
సున్నైననజగమెట్లు । చూడనగును
ఎఱుకయుండినఁగాక । యింతయుభాసిల్లె
నెఱుకయేలేకున్న । నేమిలేదు
నాస్తికమైపోవు । నగుబాటునకువచ్చు
నాత్మసత్యమునకు । హానికల్గు
దేవ! యింతకునీమాయ । తెలియనీదు
కాకనెఱుకన్ననీవన్న । గాదెయొకటి ॥కంద॥ 86

అసలెపుట్టుటలేని । దాకసంబద్ధాన
సంభవించెనుభూత । సంచయంబు
జడములన్నియొకట । సంధానమైలేహ
మయ్యోఫేనభవన । మనఁగనందు
దేవుండవౌనీవు । జీవుండవైచొచ్చి
పలువిధంబులఁదోఁచి । భ్రమలుగొలిపి
చేసినావెన్నియో । చిత్రంబులీవాక్కుఁ
డై యుండ నున్నలై । యన్నియుండు
అన్నియునునాత్మవగు నిన్ను । నాశ్రయించి
భావమానంబులై కను । పట్టుచుండు ॥కంద॥ 87

దేహంబునుఖమున । కీహాకల్గిననిన్ను
మఱచినట్టగునిన్ను । మఱుపకున్న
దేహవృత్తులులేవు । దేహంబుగణియింప
జడమయ్యెనాకేమి । సత్యమన్న
దేహంబునాదయ్యె । మోహంబువోదయ్యె
ప్రారబ్ధముడుగని । బాధయయ్యె
జీవుఁడయినవేళ । లేవేలజంటలు
దేవుఁడయిననేల । దేహమును
ఇంతయునజత్రమెఱుఁగను ! నింపుమీరు
దేహయాత్రియుఁడుదను ని । రీహానిమ్మ ॥కంజ॥ 88

అధికుండనేను నీ । వల్పుండవెట్లుగు
నైక్యమొందులకిట్టి । యాశయనకు
నీవాక్యములునూడ । నీవేనునొకఁడగాఁ
గన్పట్టెగురువుల । కృపరణిఁదెల్పి
రనుభవంబునఁజూడ । నదియెనిశ్చితమయ్యె
నరయఁజిత్రమె భేద । కరణమయ్యె
నీకునాకుమధ్య । నెలవయ్యెనీమాయ
యీవెసూవె సర్వ । మేది జగము
స్వప్నదృశ్యము దీనిని । సత్యమనుచు
నమ్మిచెడిపోతి నాకునై । క్యమ్మునిమ్మ ॥కంజ॥ 89

ఇల్లుపెండ్లామును । గల్లయైకనుపట్టె
వాళ్లక్కఱయైతోఁచె । నూరుపేరు
ఇచ్చకమనితోఁచె । నిష్టబంధుప్రేమ
వెఱ్ఱియైకనుపట్టె । విద్యయెల్ల
పరమమోహాపేక్ష । బంధంబుగాఁదోఁచె
గాధలైకనుపట్టెఁ । గర్మలన్ని
త్రిగుణజంజాటమై । దృశ్యమెల్లనుదోఁచె
మిథ్యయైకనుపట్టె । మృతియుజనియు
అవ్యయుండవునీవె స । ర్వాత్మవగుచు
నన్నిఁటనుబూర్ణముగనున్న । యట్లుతోఁచె ॥కంజ॥ 90

ఏనామమనుకొన్న । నీనామమేయగు
నేరూపుఁజూచిన । నీవెయగుదు
ఏవెలుంగునుగన్న । నీవెలుంగేయగు
నేభావచూడిన । నీవెయగుదు
ఏచింతలోనున్న । నీచింతయేయగు
నేవేల్పుఁగొల్చిన । నీవెయగుదు
ఏవాక్యమునువిన్న । నీవాక్యమేయగు
నేమిబోధించిన । నీవెయగుదు
ఇట్లుతెలియనివారికే । నీవులేవు
గాకప్రత్యక్షమూర్తివి । కావెదేవ! ॥కంజ॥ 91

వరుసకుసంకల్ప । పరతతక్కఁగనొందు
పసిలేదుసంకల్ప । వరుఁడవీవు
జతనమొక్కడ శుద్ధ । సత్త్వావలంబనఁ
దిఱుగుటకంటె నే । మెఱుఁగఁగలదు
బిమ్మటనీవెకా । ప్రియముమైచేకొని
ప్రత్యక్షమైనిజ । పధముఁజూపి
కాపాశకుఁడినఁ । కల్పాంతముండియుఁ
జావుపుట్టువులేని । శాంతిఁగనున
ఏటిమాటలవెన్నని । తెలుఁగవచ్చుఁ
గానియెవ్వఁడునిన్ జూడఁ । గలఁడుదేవ! ॥కంజ॥ 97

నక్కకుసర్గంబు । నాఁదోఁచెనంటివా
భ్రమరకీటన్యాయ । పధముగలదు
ఏనేడఁజూచుట । యెక్కడనంటివా
సంవాదినామునం । సరణకలదు
నామాయఁగననగు । నాయంచునంటివా
సదసత్తులనుదెల్పు । చదువుగలదు
అల్పజ్ఞుఁడవు తెల్వి । యబ్బునేయంటివా
గురుశిష్యవాత్సల్య । గరిమకలదు
ఎట్లుతప్పించుకొనఁజూడ । నెనఁగఁబోదు
జాలమెందుకుపోవక । వీలుగాదు ॥కంజ॥ 98

ఎంతవాఁడవో నిన్ను । నెఱుఁగంగనెవఁడోపు
ద్వైతంబునీయెడ । నెలియఁగను
నిశ్చింతనీవైతి । నేనైతివృత్తిని
నేఁనిమెన్నాళ్లు । కానఁదిసిరి
కాంచఁగశిక్షమే । కలవార్తనిజమౌనె
పరిపూర్ణమననితః । పరముగలదె
వాక్కులుశబ్దముల్ । వాగతీతుఁడవీవు
జీవుఁడవీవు సా । క్షియునునీవు
నీవునేననువాఁడవు । నీవునేను
నీవునీవైనవప్రభుఁడవు । నీవునీవు ॥కంజ॥ 94

వేదాంతిననిచెప్పు । వెఱ్ఱిమాటలెకాని
యెక్కడోవేదాంత । మెంతమాట
దేవుఁడాయని సదా । దేవురించుటెకాని
కాంచునే త్వమ్మెఱుం । గనియెడలను
ముక్తియంచువచించు । యుక్తిమాత్రమెకాని
సమకూఱునే సర్వ । సమతలేక
బ్రహ్మమంచువచించు । పైబడాయియెకాని
యద్వయపూర్ణంబు । నరయుటెట్లు
ఇంతయునువెఱ్ఱితెలియక । యిట్టులనుట
కానీకంటెవేరేను । గలనెదేవ! ॥కంజ॥ 95

భావింపనా కేది । పాపంబునీమాయ
భ్రాంతిత్వమిడెఁగాని । బ్రహ్మరూప!
గణియింపనా కేది । కామ్యంబునీమాయ
యల్పత్వమిడెఁగాని । యమలచరిత!
కనుఁగొన్న నా కేది । జననంబునీమాయ
కర్మత్వమిడెఁగాని । నిర్మలాత్మ!
చింతింపనా కేది । చింత్యంబునీమాయ
యజ్ఞత్వమిడెఁగాని । యప్రమేయ!
ఈ వివేకంబుఁదెలియుమి । యింతచేసెఁ
గాని తెలిసిన నింకేమిఁ గలదుచేయ ॥కం॥ 96

రవ్వంతలేనిదీ । రాజ్యంబు నేటికో
తగిలించియెచ్చటో । డాగినావు
కొలలేని యీవట్టి । కోర్కులు నేటికో
కలిగించియెచ్చటో । నిలిచినావు
చవిలేని యీవృథా । సంసృతి నేటికో
దుమికించియెచ్చటో । దూరినావు
కడుహేయమైన । యీకాయంబు నేటికో
ప్రకటించియెచ్చటో । పట్టినావు
దేవ! యీపాటినిన్నియుఁ । దీర్చిదయను
గూర్చిపవిత్రుఁ జేయుము । యోర్చులాత్మ ॥కం॥ 97

గొడవలెన్నియొనరించు । (గోవింద) యయ్యోడు
దిగులేలనాకు నీ । దృష్టియుండఁ
జింతలెన్నియొనరించు । (శ్రీరామ) యయ్యోడు
నరపేలనాకు నీ । యండయుండ
ఆశలెన్నియొనరించు । (హరహర) యయ్యోడుఁ
గొఱమేలనాకు నీ । కూర్మియుండఁ
జేఁతలెన్నియొనరించు । (శివశివ) యయ్యోడు
వగపేలనాకు నీ । భక్తియుండ
ఎన్నియెట్లైననేమైన । నెప్పుడైన
వెరువవెరువను నీభక్తి । విడువవిడువ ॥కం॥ 98

భక్తుఁడైయెవ్వఁడు । భవదీయభక్తుఁడో
వానికివేవేయి । వందనములు
స్నేహియైయెవ్వఁడు । జీవదయాళువో
యాతనికివెమ్మొక్క । లమితశతము
శాంతుఁడైయెవ్వఁడు । జగదుపకారియో
యాతనికివె జోహా । ర్లర్బుదములు
వేదియైయెవ్వఁడు । వేదానుకూలుఁడో
వానికినివె య । పారనుతులు
బోధియై (తత్వమసి) విన్న । పూర్ణుఁడెవఁడొ
యట్టివానికనంతంబు । లర్చలిదిగొ ॥కం॥ 99

కలవుగలవునీవె । కలవంచుఁబలికెద
శేషమైయుండఁగఁ । జేయుమయ్య!
నీవునీవఖిల । మీవంచుమొక్కెద
నమృతమైయుండఁగ । నరయుమయ్య!
దమనదమనదుఃఖ । దమనయంచర్చింతు
నేకమైయుండఁగ । నేలుమయ్య!
శాంతిశాంతి పరమ । శాంతియంచెఱుఁగెదఁ
బూర్ణమైయుండఁగఁ । బ్రోవుమయ్య!
నిజమునిజమంచు నిజమంచు । భజనసేతు
జయముజయమంచుజయమంచు। సాఁకుమయ్య ॥కం॥ 100
విజయంబునీకు శ్రీ । విశ్వేశ! జగముల
నెలమూఁడువానలు । గలుగుఁగాత
శ్రేయంబునీకు హృ । షీకేశ! ప్రజలెల్ల
పుణ్యప్రవరులై । పొలుచుఁగాత
కుశలంబునీకు, వై । కుంఠేశ! క్షితితలం
బతిసస్యవృద్ధిమై । యలరుఁగాత
భద్రంబునీకు భ । వానీశ! సర్వమున్
శ్రీమంతమైసదా । చెలఁగుఁగాత
మంగళమునీకు గురువులం । భక్తవరుల
వినయులై శిష్యులెవుడు సే । వింత్రుగాత ॥కం॥ 101

ఓమ్ తత్ సత్.

శ్రీ రామకృష్ణా ప్రింటింగు వర్క్సు,

శ్రీకాకుళం.